ప్రజాశక్తి
మంగళవారం 16 డిసెంబర్ 2025
5
కర్నూలు

నివాళులర్పిస్తున్న మంత్రి భరత్, కలెక్టర్ డాక్టర్ సిరి, సోమిశెట్టి, నాయకులు

సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలి

- పలుచోట్ల జెండావిష్కరణలు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

సిఐటియు 18వ ఆల్ ఇండియా మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జెండాలను ఎగురవేశారు. విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు అఖిలభారత మహాసభలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మహాసభల సందర్భంగా వాడవాడలా సిఐటియు కార్మిక జెండాలు ఎగురవేయాలని తెలిపారు. సోమవారం కర్నూలు నగరంలో వాడవాడలా కార్మికులు జెండాలను ఎగురవేసి అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు, జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఆర్.నరసింహులు, సిఐటియు జిల్లా నాయకులు టి.రాముడు, సిఐటియు నగర అధ్యక్షులు వై.నగేష్, నగర నాయకులు సిహెచ్.సాయిబాబా, కె.సుధాకరప్ప, మహమ్మద్ రఫీ, ఎం.వెంకటేశ్వర్లు, కె.ప్రభాకర్, బి.రాధాకృష్ణ, ఎస్.హుస్సేన్ వలి, ఆర్.ఓబులేసు, జి.ఏసు కార్మిక జెండాలను ఎగురవేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ, రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. విశాఖపట్నంలో ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు ఐదు రోజులపాటు చర్చించి మరో స్వాతంత్ర పోరాటానికి పిలుపు ఇవ్వబోతున్నారన్నారు. కార్మిక వర్గం అఖిలభారత మహాసభలను జయప్రదంచేయాలని కోరారు. మార్కెట్లో కోత హమాలీ, లారీ హమాలీ, పూల పట్టుబడి, ఉల్లిగడ్డల హమాలీ, వేర్ హౌస్ హమాలీ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సెంటర్ హమాలీ, బలిసి షరీఫ్ నగర్ హమాలీ, సీతారాం నగర్ హమాలీ, నవత ట్రాన్స్పోర్ట్, సిల్వర్ ఫ్యాక్టరీ సంతోష్ నగర్ బిల్డింగ్, ఎలక్ట్రిసిటీ అర్బన్ స్కావెంజర్స్, చిన్న వ్యాపారులు, ఆటో, లైన్ మిల్లుమెడలగు యూనియన్లు జెండావిష్కరణలు చేశారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు వారిపని ప్రాంతాలలో14 సెంటర్లలో జెండావిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ దేశాయ్, విజయ రామాంజనేయులు, నగర ఉపాధ్యక్షులు రాజశేఖర్,నాగస్వాములు పాల్గొన్నారు.

మండి బజార్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం జెండావిష్కరణ చేశారు. అనంతరం సిఐటియు ఉపాధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడారు. సిఐటియు అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్ ,ఆఫీస్ బేరర్ సి.నాగరాజు, రాంబాబు, ఈశ్వర్, బజారప్ప, నాగస్వాములు, మండి బజార్ యూనియన్ సభ్యులు, డీజిల్ ఆటో కార్మికులు, బెంకాయల హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

జెండావిష్కరణలో మాట్లాడుతున్న అంజిబాబు, రాధాకృష్ణ, నగేష్

జెండావిష్కరణలో మాట్లాడుతున్న నాయకులు

మండి బజారులో జెండా ఆవిష్కరణ

జెండావిష్కరణలో మాట్లాడుతున్న నాయకులు

పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తితో ముందుకు

- మంత్రి టి.జి. భరత్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని, ఆయన త్యాగం మరువలేనిదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి. భరత్ అన్నారు.సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కర్నూలు పూల బజార్లో ఆయన విగ్రహానికి రాష్ట్ర మంత్రి టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ఎ.సిరి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంత్రి మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతిని అధికారంగా జరుపుకోవాలని కూటమి ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు విగ్రహం స్థాపనకు అమరావతిలో 6.8 ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. అందులో భాగంగా అభివృద్ధి పనులకు గాను టీజీవీ సంస్థల నుండి రూ.కోటి ఇవ్వనున్నట్లు ప్రకటించామన్నారు. నగరంలో చిన్న అమ్మవారి శాల వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటినుండి పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా పూల బజార్ లోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నేటి యువత పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడిచి రాష్ట్రానికి, దేశానికి తమ వంతు సేవ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారన్నారు. ఆయన చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజ సేవ, రాష్ట్రాభివృద్ధికి అంకితభావంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, బిసి సంక్షేమ అధికారి ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

మహానీయులకు నివాళులు

కర్నూలు నగరంలోని స్థానిక బికాంప్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహనీయులు అమరజీవి పొట్టి శ్రీరాములు , ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతుల సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఇందిరా శాంతి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైస్ ప్రిన్సిపల్ ఎ. సత్యనారాయణ, ఎ. వెంకటస్వామి, జి. నాగేశ్వరావు, డాక్టర్ జి.మల్లికార్జున, నాగరత్నమ్మ, డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ సిపిరి బజార్,డాక్టర్ లక్ష్మణ గుప్త, మాసూద్ వలి, డాక్టర్ సుజాత, సాజిదాబి, రాజకుమార్, హనుమంత్ పాల్గొన్నారు.

పటేల్ పొట్టి శ్రీరాములు ఘనంగా నివాళులు

కర్నూలు నగరంలోని బి-క్యాంప్ లోని ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో సోమవారం సర్దార్ వల్లభాయ్ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నాగ స్వామి నాయక్ అధ్యాపకులు వారి చిత్రపటాలకు పూలమాలలు వేశారు.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన ప్రజాఅర్జీలు, పరిష్కారాల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత కాలవ్యవధిలోపు పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. నియోజకవర్గాల స్పెషల్ ఆఫీసర్లు మండలాలకు వెళ్ళి నిరంతరంగా పర్యవేక్షణ చేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. జెసి నూరుల్ ఖమర్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కొండయ్య, అనూరాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడి టీచర్ లకు సెల్ ఫోన్ లు అందజేత : అంగన్వాడీ టీచర్లకు, సూపర్వైజర్లకు జిల్లా కలెక్టర్ ప్రభుత్వం అందించిన శ్యాంసంగ్ 5జి సెల్ ఫోన్‌లను సోమవారం అందజేశారు. జిల్లాలోని అంగన్వాడీ టీచర్ లు 1886 మందికి, సూపర్వైజర్లు 73 మందికి, బ్లాక్ లెవెల్ లో 9 మంది కోఆర్డినేటర్లకు కలెక్టర్ శాంసంగ్ 5జి సెల్ ఫోన్ లను రాష్ట్ర ప్రభుత్వం అందజేసిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఐసిడిఎస్ పిడి. విజయ, సిడిపిఒ అనురాధ, రాజేశ్వరి, సూపర్వైజర్ అనూష , కో ఆర్డినేటర్ బాలు , అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ డాక్టర్ సిరి

చట్టపరంగా న్యాయం చేస్తాం

-జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ -పోలీస్ గ్రీవెన్స్‌కు 108 ఫిర్యాదులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు అందిన ఫిర్యాదులపై చట్టపరంగా విచారణ జరిపి న్యాయం చేస్తామని ఎస్పి విక్రాంత్ పాటిల్ అన్నారు. కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పి క్యాంపు కార్యాలయంలో ఎస్పి విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 108 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. సిఐలు శివశంకర్, రామకృష్ణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

యుటిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా రవికుమార్,నవీన్ పాటి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నికయింది. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులుగా రవికుమార్, ప్రధాన కార్యదర్శి గా నవీన్ పాటి మరోసారి ఎన్నికఅయ్యారు. జిల్లాగౌరవ అధ్యక్షులుగా దావీదు, సహాధ్యక్షులు హేమంత్ కుమార్ ,జీవిత, ఆర్థిక కార్యదర్శి గా యెహోషువ ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శులుగా ఎటి. తిమ్మన్న, ఇబ్రహీం, గాదె లింగప్ప, వెంకటేష్, చంద్రకళ, భాస్కర్, సురేష్ బాబు, కవులన్న, బాబు, లక్ష్మీదేవి, సురేష్ బాబు, లక్ష్మీకాంత్ నాయక్,ల తో రాష్ట్ర కౌన్సిలర్‌గా సర్వేశ్వర్ రెడ్డి, మల్లారి నాగరాజు, కాసిం, ప్రసాద్ బాబు, కృష్ణవేణి, పద్మావతి ఎన్నికయ్యారు.

సిఆర్ఎం టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న సిఆర్ఎం టీచర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు నగరంలోని ధర్నా చౌక్‌లో సమగ్ర శిక్ష అభియాన్ సిఆర్ఎంటిలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సిఆర్ఎంటి ల జిల్లా నాయకుడు పుల్లన్న అధ్యక్షతన జరిగిన నిరసనలో ఎండి అంజిబాబు మాట్లా డుతూ కనీస వేతనాలు అమలు చేయాల న్నారు. సిఆర్ఎంటిలకు అదనపు భారం తగ్గించాలని కోరారు. సర్వ శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న సిఆర్ఎంటిలను విద్యాశాఖలో విలీనం చేయా లని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహించే డిఎస్సిలో సిఆర్ఎంటిలకు వెయిటేజ్‌ని ఇవ్వాలని కోరా రు. గతంలో ఇస్తున్నట్లుగానే ట్రావెలింగ్ అలవెన్స్‌లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సిఆర్ఎంటిల కు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మీ న్యాయమైన డిమాండ్ల కోసం ఉద్యమం చేయాలని ఉద్యమాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ జెఎసి రాష్ట్ర కో చైర్మన్ మహమ్మద్ రఫీ, జిల్లా చైర్మన్ రంగన్న, జిల్లా నాయకులు దుర్గప్ప, రామాంజనేయులు ఉరుకుందు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

నగర పాలక మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

రోడ్డు నిర్మాణం, స్మశాన వాటికకుస్థలం చూపాలి

- మంచి నీళ్ల పైప్ లైన్లు వేయాలి-నగర పాలక మేనేజర్‌కు సిపిఎం వినతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మున్సిపల్ కౌన్సిల్ హాల్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో 36, 37, 41వ వార్డు పరిధిలో రోడ్ల నిర్మాణం చేపట్టాలని, స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని, మంచినీళ్ల పైప్ లైన్లు కులాయి టాపులు వేయాలని కోరుతూ సిపిఎం నగర నాయకులు శ్యామల అధ్యక్షతన ధర్నాచేశారు. అనంతరం మేనేజర్ చిన్న రాముడుకు వినతి పత్రం అందించారు. సిపిఎం నగర కార్యదర్శి టి.రాముడు, మాజీ కార్పొరేటర్ ఎన్.అలివేలు, నాయకులు నగేష్ మాట్లాడుతూ ఎల్లమ్మ గుడి నుండి వాసు హోటల్ వరకు ఉన్న రోడ్డు పూర్తిగా శిథిలమై బాలింతలు స్కూల్ పిల్లలు ముసలివారు అనేకసార్లు బైకులు ఆటోలు మీదునుండి కింద పడి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. 36 ,37, 41 వార్డుల పరిధి 50వేల పైబడి జనాభా నివసిస్తున్నప్పటికీ కనీసం స్మశాన వాటిక కూడా లేకపోవడంతో జమ్మి చెట్టు, కల్లూరు స్మశాన వాటికకు వెళ్లడానికి శవం తీసుకెళ్లడానికి 30 నుండి 40 వేల వరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. దీంతో పేదల శవాలని పూడ్చు కోవడానికి కూడా అప్పులపాలు కావాల్సి వస్తుందని తెలిపారు. ఐహెచ్ఎస్ డిసి కాలనీలో నివసిస్తున్న పేదలకు మంచినీటి కొళాయిల కనెక్షన్ ఇవ్వాలని. మూడు వార్డులో పరిధిలో డ్రైనేజీలు, సిసి రోడ్లు లేని ఏరియాలలో, పాడైపోయిన ఏరియాలలో వెంటనే నిర్మాణాలు చేపట్టాలన్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటు ఇంటి నిర్మాణాల సమస్యలు, అర్హులైన పేదలకు సామాజిక పింఛన్లను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అజీజ్ సీనియర్ నాయకులు ఇక్బాల్ హుస్సేన్ ,సిపిఎం శాఖ కార్యదర్శి రహిమాన్, నాయకులు సత్యం, జమ్మన్న, మద్దిలేటి, షబానా, జానీ, మహేశ్వరి, సులోచన,బాష తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఓర్వకల్ మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం తక్షణమే ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి నాగన్న డిమాండ్ చేశారు. సోమవారం ఓర్వకల్లు సచివాలయంలోని ఆధార్ నమోదు కేంద్రాన్ని సిపిఎం ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా బి నాగన్న మాట్లాడుతూ మండలంలో ఆధార్ కార్డులో నెలకొన్న తప్పులను సవరించుకునేందుకు అదనంగా మరో కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, రవి, మద్దయ్య బాధితులు పాల్గొన్నారు.

బావుల అభివృద్ధికి ప్రతిపాదనలివ్వండి

-నగరపాలక అధికారులకు మంత్రి టిజి. భరత్ ఆదేశం

-జొహరపురం శివార్లలోని మూడు బావుల పరిశీలన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని జొహరపురం శివార్లలో ఉన్న మూడు పురాతన బావులను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేలా సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి. భరత్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం జొహరపురం సమీపంలోని తప్పెటగేరి బావి, చెన్నకేశవ ఆలయం వద్ద ఉన్నబావి, నర్సప్ప బావులను మంత్రి నగరపాలక సంస్థ కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. సంప్రదాయ జల వనరుల సంరక్షణతో పాటు నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచే విధంగా ఈ బావులను అభివృద్ధి చేయాలని మంత్రి సూచించారు. బావుల ప్రస్తుత పరిస్థితి, నీటినిల్వ సామర్థ్యం, చుట్టుపక్కల పరిసరాలు, ప్రజలకు చేరువయ్యే అవకాశం వంటి అంశాలను మంత్రి అధికారులతో సమీక్షించారు. ఈ బావులకు చారిత్రక ప్రాధాన్యం ఉన్న నేపథ్యంలో వాటిని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తే నగరానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. బావుల అభివృద్ధిలో భాగంగా శుభ్రత, భద్రత, సౌందర్యాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచాలని మంత్రి సూచించారు. బావుల లోపలి మట్టిచెత్త, పిచ్చి మొక్కలు తొలగించడం, నీటి నిల్వ సామర్థ్యం పెంచడం, రక్షణ గోడలు, సురక్షిత ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పచ్చదనం పెంచేలా ల్యాండ్‌స్కేపింగ్, వాకింగ్ ట్రాక్‌లు, కూర్చునే సదుపాయాలు, సమాచార బోర్డులు ఏర్పాటు చేసి కుటుంబాలతో కలిసి సందర్శించేలా పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. నగరంలో ఏ.క్యాంపు నుంచి కిమ్స్ ఆసుపత్రి వరకు ఉన్న విభాగిణిని అభివృద్ధి చేసి సుందరీకరించాలని మంత్రి సూచించారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా డ్రెయినేజీ వ్యవస్థను పటిష్టం చేస్తూనే, పరిసర ప్రాంతాలు ఆకర్షణీయంగా కనిపించేలా శాశ్వత అభివృద్ధి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మంత్రి మాట్లాడుతూ.. నగర అభివృద్ధి అనేది మౌలిక వసతులతో పాటు పర్యాటక అవకాశాలను పెంచే విధంగా ఉండాలన్నారు. సంప్రదాయ బావులను పర్యాటక కేంద్రాలుగా మార్చడం ద్వారా భూగర్భ జలాల సంరక్షణతో పాటు ప్రజలకు విశ్రాంతి, వినోదం కలిగే ప్రదేశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దీని ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఉన్న సంప్రదాయ జల వనరులను పరిరక్షిస్తూ ఆధునిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. జొహరపురం శివార్లలోని మూడు బావులను పర్యాటక ఆకర్షణలుగా అభివృద్ధి చేయడానికి అవసరమైన సాంకేతిక అంశాలు, వ్యయ అంచనాలతో కూడిన సమగ్ర ప్రతిపాదనలు త్వరితగతిన సిద్ధం చేస్తామని తెలిపారు. మంత్రి సూచనల మేరకు భద్రత, సౌందర్యం, ప్రజలకు ఉపయోగకరత అనే మూడు అంశాలను కేంద్రంగా చేసుకుని పనులు చేపడతామని కమిషనర్ పేర్కొన్నారు. ఇంచార్జ్ ఎస్ఇ శేషసాయి, ఎంఇ మనోహర్, డిఇఇ క్రిష్ణలత, ఎఇ జనార్ధన్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక మేనేజర్ ఎన్.చిన్నరాముడు అన్నారు. సోమవారం నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పిజిఆర్‌యస్‌కి 23 ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, ఆర్ఓ జునైద్, ఇంచార్జ్ ఎస్ఇ శేషసాయి, ఎంఇ మనోహర్ రెడ్డి, టిడ్కో అధికారి డాక్టర్ పెంచలయ్య, సూపరింటెండెంట్ వాజిద్, పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ఆపాలి

రాష్ట్ర కేంద్రానికి పంపిన కోటి సంతకాల పత్రాలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ఆపాలని, లేదంటే ప్రజాగ్రహం ఎదుర్కోవల్సి వస్తుందని వైసిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్‌వి.మోహన్‌రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా నుంచి సేకరించిన సంతకాలను వైసిపి కేంద్ర కార్యాలయానికి సోమవారం పంపారు. కర్నూలు జిల్లా నాయకులు ఎస్టీ బీసీ నుంచి రాజ్ విహార్ సెంటర్ వరకు వేలాది మందితో ర్యాలీగా వైసిపి శ్రేణులు వెళ్లాయి. సంతకాలు సేకరించిన పత్రాల వాహనాన్నీ జెండా ఊపి కేంద్ర వైసిపి కార్యాలయానికి పంపారు. ఎస్‌వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 4,21,217 మంది ప్రజలు సంతకాలు చేసారని అన్నారు. కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన నియోజకవర్గ ఇన్చార్జులు, పార్టీ శ్రేణులు అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎప్పటికైనా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వెనక్కి తగ్గాలి అన్నారు. కోటి మందికి పైగా ఇప్పటికే సంతకాలు చేయించి తమ నిరసన వ్యక్తం చేశారని అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వెనక్కి తగ్గాలని, లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురవుతారని అన్నారు. ఈ సంతకాల మొత్తాన్ని గవర్నర్ కు వైసిపి అధినేత జగన్ ఈనెల 18న అందచేస్తారని తెలిపారు. స్టేట్ మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌వి. విజయ మనోహరి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, ఎమ్మెల్సీ మధుసూదన్, మేయర్ రామయ్య, కుడా మాజీ చైర్మన్ కోట్లహర్ష, పార్లమెంట్ఇంచార్జి బుట్ట రేణుక, ఎమ్మిగ న్నూరు ఇంచార్జి రాజీవ్ రెడ్డి, కోడుమూరు ఇంచార్జి సతీష్, పత్తికొండ వైసిపి సీనియర్ నాయకుడు రామచంద్రరెడ్డి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్, మండల, గ్రామ స్థాయి పదవుల్లో ఉన్న నాయకులు, పాల్గొన్నారు.

శికారులకు స్కిల్ ట్రైనింగ్ శుభ పరిణామం

-ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

డాన్ బోస్కో సంస్థ ఆధ్వర్యంలో షికారి మహిళలకు నైపుణ్యాభివృద్ధి అందించేందుకు పసుపుల గ్రామంలో డాన్‌బోస్కో సంస్థ ముందుకు రావడం శుభ పరిణామమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. సోమవారం పసుపుల గ్రామంలో శికారి ప్రాజెక్ట్ భూమి పూజ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, శికారి మహిళలు ఆర్థికంగా మెరుగుపడడానికి ఇలాంటి స్కిల్ ట్రైనింగ్ ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. డాన్ బోస్కో సంస్థ చేపడుతున్న ఈ శికారి ప్రాజెక్ట్ ద్వారా మహిళలకు వివిధ నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం తరపున ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తామని తెలిపారు.

జెసికి వినతిపత్రం ఇస్తున్న డివైఎఫ్ఐ నాయకులు బాష, తదితరులు

డయాగ్నొస్టిక్ సెంటర్లను సీజ్ చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అనుమతులు లేకుండా, రెన్యువల్స్ చేయకుండా నిర్వహిస్తున్న డయాగ్నోస్టిక్ సెంటర్ లను సీజ్ చేసి, నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ కర్నూల్ న్యూ సిటీ నగర కార్యదర్శి హుస్సేన్‌బాష డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్‌ను ఆయన కలిసి వినతి పత్రం అందజేశారు. కర్నూలు నగరంలో ఎటువంటి రిజిస్ట్రేషన్ లు లేకుండా, రెన్యువల్స్ చేయకుండా డయాగ్నొస్టిక్ సెంటర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయన్నారు. అనుమతులు లేని, రెన్యువల్సు చేయని వాటిని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు ఇమ్రాన్, నాయకులు వీరేశ్, సుకన్య, జయంతి తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన కార్మికులను పనిలోకి తీసుకోవాలి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కరోనా సమయంలో కోవిడ్ 19 లోతొలగించిన కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోవాలని సిఐటియు నగర నాయకులులు సిహెచ్ సాయిబాబా మహమ్మద్ రఫీ డిమాండ్ చేశారు. బాధితులతో కలిసి వారు వినతి పత్రాన్ని జిల్లా కలెక్టరుకు సమర్పించారు. కర్నూలు ఆర్‌టిసి బస్టాండ్ లో పనిచేస్తున్న మంది కార్మికులను కోవిడ్‌లో సమయంలో తొలగించారన్నారు. అందులో 9 మంది కార్యకర్తలను మాత్రం పని కల్పించలేదన్నారు. ఇప్పటివరకు వారిని తిరిగి పని కల్పించకుండా ఆర్‌టిసి అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. వెంటనే స్పందించి వారిని తిరిగి విధుల్లోకి తీసుకొని ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

గ్రామాలాభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

మంత్రాలయం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని ఎరిగేరి గ్రామంలోని ఆర్‌టిటి కాలనీలో రూ.8 లక్షలతో డ్రెయినేజీ, గ్రావెల్ రోడ్లను, రూ.13.50 లక్షలతో తాగునీటి సౌకర్యం పనులను ప్రారంభించారు. కౌతాళంలోని జంగల్ కాలనీలో రూ.13.80 లక్షలతో గ్రావెల్ రోడ్డు, సులేకేరి గ్రామంలో రూ.5 లక్షలతో తాగునీటి పనులు పూర్తి కావడంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ నాయకుల ద్వారా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు సహకరిస్తే అభివృద్ధి కార్యక్రమాలు మరిన్నీ చేపడతామని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ తమ కుటుంబం అందుబాటులో ఉండి ప్రజల కోసం పని చేస్తోందని తెలిపారు. వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, సీనియర్ నాయకులు కృష్ణంరాజు, సర్పంచి పాల్ దినకరన్, గోవిందు, ఆదిరెడ్డి, నాయకులు హాల్వి చెన్నప్ప, బసవ ప్రభు, ఏకామ్ రెడ్డి, నీలకంఠ రెడ్డి, ధర్మన్న, తోవి నర్సప్ప, సుధాకర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, సోమిరెడ్డి, పాండు రంగారెడ్డి, నర్సా రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, అనిల్, బుజ్జి, రాయుడు, లింగన్న గౌడ్, సిద్ధేష్, బసప్ప గౌడ్ పాల్గొన్నారు.

ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా..?

- కమిషనర్‌కు సిపిఎం వినతి

ప్రజాశక్తి - ఆదోని

మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవిస్తేనే అధికారులు స్పందిస్తారా..? అంటూ సిపిఎం సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ ప్రశ్నించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కృష్ణకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పట్టణంలోని పాత ఫ్లైఓవర్ బ్రిడ్జిపై విద్యుత్ స్తంభం కూలడానికి సిద్ధంగా ఉందని, అది కింద పడితే విద్యుదాఘాతంతో ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. పట్టణంలో శిథిలావస్థలో ఉన్న పాత ఫ్లైఓవర్ బ్రిడ్జిపై కూలడానికి సిద్ధంగా ఉన్న వీధిలైట్ల స్తంభం మార్చాలని కోరినా ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. పట్టణంలోని అన్న క్యాంటీన్‌కు ఎదురుగా కూలడానికి సిద్ధంగా ఉన్న ప్రహరీకి మరమ్మతులు చేపట్టాలని కోరారు. కమిటీ సభ్యులు తిప్పన్న, నాగరాజు, వెంకటేష్, కృష్ణమూర్తి ఉన్నారు.

విద్యుత్‌ను ఆదా చేయండి

- విద్యుత్ ఉపయోగంలో జాగ్రత్తలు పాటించండి - అసిస్టెంట్ ఇంజినీర్ నరసన్న

ప్రజాశక్తి - కౌతాళం

విద్యుత్‌ను ఆదా చేయాలని, విద్యుత్ ఉపయోగంలో జాగ్రత్తలు పాటించాలని అసిస్టెంట్ ఇంజనీర్ నరసన్న తెలిపారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ప్రతిభ హైస్కూల్‌లో నరసన్న ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ ఉపయోగంలో పాటించే జాగ్రత్తలు, విద్యుత్‌ను ఎలా పొదుపు చేయాలనే విషయాలపై వివరించారు. విద్యార్థులకు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేటి సత్సంకల్పం, రేపటి వెలుగుల సహకారం, విద్యుత్‌ను ఆదా చేద్దాం, భావితరాలకు భరోసానిద్దామని, ఇంట్లోనే కాకుండా పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలు ఎక్కడైనా అవసరం లేని సమయంలో ఫ్యాన్లను, లైట్లను ఆర్పి వేయాలని తెలిపారు. కౌతాళం లైన్‌మేన్ చెన్న బసవ స్వామి, పాఠశాల పర్యవేక్షకులు భీమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నరసన్న

జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఆదోని

ఈనెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు 18వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, పట్టణ కార్యదర్శి తిప్పన్న కోరారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయం దగ్గర జిల్లా నాయకులు ఈరన్న జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి పని గంటలు పెంచుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా 8 గంటల పని విధానాన్ని పొడిగిస్తూ 13 గంటల వరకు పని చేయించాలని చూస్తోందని, మంత్రివర్గం నిర్ణయాన్ని వ్యతిరేకించాలని కార్మికులను కోరారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆటో యూనియన్ నాయకులు ఎల్లప్ప, గోపాల్, అంజని, వీరేష్, రాజు, బాష పాల్గొన్నారు. **దేవనకొండ**, తెర్నేకల్, కోటకొండ గ్రామాల్లో జెండాను ఆవిష్కరించారు. దేవనకొండలో సిఐటియు మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన మండల అధ్యక్షులు పాండురంగడు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు బి.వీరశేఖర్, సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు మహబూబ్ బాషా, గాజుల శ్రీనివాసులు, లక్ష్మిరెడ్డి, సుధాకర్, నాగేష్, శివ, రవీంద్ర, జ్యోతిలక్ష్మి, రంగడు, మహేంద్ర, రామాంజనేయులు, ఎర్రమ్మ, బేగం, నాగరాజు, నరేష్, చిన్న రాయుడు, బలరాముడు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలో సిఐటియు మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు జె.నాగరాజ్ అధ్యక్షతన సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.ఇస్మాయిల్, సిఐటియు మండల కార్యదర్శి బి.రాముడు మాట్లాడారు. పట్టణంలో జనాభాకు తగ్గట్టు కార్మికులను నియమించాలని, శ్రామిక మహిళలకు పని భారం తగ్గించాలని కోరారు. సిఐటియు నాయకులు బాష, బి.గోపాల్, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఖాజా, మునీంద్ర, బి.కేసన్న, బోరు బాషా, శాంతి, మల్లికార్జున, వీరన్న, బడే సాబ్, రామాంజి, రాజామత్, యు.లక్ష్మన్న, వీరేష్ పాల్గొన్నారు. **కోసిగి** ఆర్‌టిసి బస్టాండ్ ముందు సిఐటియు జెండాను ఆటో యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. రైతుసంఘం మండల కార్యదర్శి వీరేష్ అధ్యక్షత వహించారు. సిఐటియు మండల కార్యదర్శి రాముడు, అంగన్వాడీ యూనియన్ నాయకులు హెబ్సిబా రాణి, లూసమ్మ, పద్మ, ఆటో యూనియన్ నాయకులు అమీర్, వెంకటేష్, చిన్నన్న, బొలేరో యూనియన్ నాయకులు కిందిగేరి వెంకటేష్, తిమ్మప్ప, షేక్షావలీ, గోపాల్, శ్రీనివాసులు పాల్గొన్నారు. పాల్గొన్నారు. **హోళగుంద**లో వెంకటేష్ అధ్యక్షతన సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు జెండాను ఆవిష్కరించారు. హమాలీ హులిగప్ప, నాగరాజు, వీరేష్, కార్తీక్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో జెండా ఆవిష్కరణ

ఆదోనిలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

దేవనకొండలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

హోళగుందలో

ప్రజా సమస్యల పరిష్కార వేదిక.. ప్రజా దర్బార్

ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వరరెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని కుర్ని కల్యాణ మండపంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. నందవరం మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 120 అర్జీలు వచ్చాయి. ఎమ్మెల్యే వినతిపత్రాలు తీసుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులను సమగ్రంగా పరిశీలించి త్వరగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ కురువ మల్లయ్య, టిడిపి నందవరం మండల అధ్యక్షులు ఖాసీం వలీ, సింగిల్ విండో అధ్యక్షులు ధర్మాపురం గోపాల్ పాల్గొన్నారు.

ఆదోని జిల్లా ఉద్యమం తీవ్రతరం చేయాలి

- సీనియర్ న్యాయవాది దేశాయ్

ప్రజాశక్తి - ఆదోని

జిల్లా సాధన కోసం ఉద్యమం తీవ్రతరం చేయాలని సీనియర్ న్యాయవాది దేశాయ్ కోరారు. ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ చేపట్టిన దీక్ష సోమవారం 30వ రోజుకు చేరింది. కోట్ల కూడలి వద్ద ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో వికలాంగుల సంఘం నాయకులు కూర్చున్నారు. హనుమంత రెడ్డి, పాలాక్షి ఈరన్న ఉన్నారు. దీక్ష శిబిరానికి పలువురు మద్దతు తెలిపారు. మొబైల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ మైదానం నుంచి శిబిరం వద్దకు ప్రదర్శన చేపట్టారు. శిబిరానికి అసోసియేషన్ ప్రెసిడెంట్ గౌస్, సెక్రటరీ రమేష్, వైస్ ప్రెసిడెంట్ సుధా, వినయ, రాఘవేంద్ర మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది దేశాయ్ మాట్లాడారు. ఆదోని జిల్లా కావాలని ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను పాలకులు గుర్తించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు. గ్రామాల్లో కూడా ఆదోని జిల్లా సాధన కోసం ప్రజలను ఐక్యపరిచి ఉద్యమాలకు సంసిద్ధం చేయాలని కోరారు. ఆ దిశగా జెఎసి నాయకులు చైతన్య పరచాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదులు జిల్లా ఉద్యమానికి కట్టుబడి ఉన్నారని, ఉద్యోగ, కార్మిక, ఉపాధ్యాయ సంఘాలు సహకారం అందించాలని కోరారు.

ఆదోని జిల్లా సాధనకు ఎమ్మెల్యేల మద్దతు కరువు

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ

మంత్రాలయం : ఆదోని జిల్లా సాధనకు ఎమ్మెల్యేల మద్దతు కరువయిందని బహుజన సమాజ్ వాది పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ విమర్శించారు. ఆదోని జిల్లా సాధన సమితి జెఎసి కన్వీనర్ రామతీర్థం అమ్రేష్ ఆధ్వర్యంలో స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 4వ రోజుకు చేరాయి. బీఎస్పీ తరపున దీక్షలో కూర్చున్నారు. భారీ నిరసన ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా జెఎసి కన్వీనర్, బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామతీర్థం అమ్రేష్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ మాట్లాడారు. జిల్లా పశ్చిమ ప్రాంతంలో వలసల నివారణ, విద్య, వైద్యం, ఉపాధి కల్పన, పరిపాలన సౌలభ్యం, వేదవతి, గుండ్రేవుల, ఆర్‌డిఎస్ కుడి కాలువ నిర్మాణంతో పాటు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి జిల్లా ఏర్పాటుతోనే సాధ్యమన్నారు. దీక్షలు చేస్తున్నా ఇంత వరకు ఎమ్మిగనూరు, ఆదోని, ఆలూరు, పత్తికొండ, మంత్రాలయం ఎమ్మెల్యేలు కనీసం మద్దతు కూడా తెలపక పోవడం బాధాకరమన్నారు. దీక్షలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు జి.సామ్యేల్, రాష్ట్ర కన్వీనర్ బోయ రవికుమార్, ఎం.చిన్న మహదేవ, ఎం.రాజు, జి.స్వామిదాసు, ఎం.సుదర్శన్, జి.మనోహర్, బి.లక్ష్మన్న, బి.నరసింహులు, కె.రఘు, ఎం.ఆనంద్, ఎం.భీమన్న, బి.హనుమన్న, కె.రాఘవ, కంబాలదిన్నె నుంచి ఎం.ఆనంద్, తిమ్మప్ప, బి.ప్రసంగి, వి.బజారప్ప, బి.జాన్, మాలపల్లి నుంచి సుధా, పల్లెపాడు నుంచి సి.మద్రిస్వామి, సుంకేశ్వరి రత్నం, బేడ, బుడగ జంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, దళిత సీనియర్ నాయకులు సుందర్‌రాజు, ప్రభుదాసు, కుమార్, యూత్ లీడర్ రాజు, బిఎస్ఎస్ జిల్లా కన్వీనర్ ప్రసన్న కుమార్, ఎంఆర్‌పిఎస్ నాయకులు భీమన్న, మాల మహానాడు ఉసేని, బిఎస్ఎస్ మండల అధ్యక్షులు రాజేష్, పొనకలదిన్నె మాజీ సర్పంచి మునెప్ప, జయన్న, దావీదు, కాలేబు, లక్ష్మన్న, నరసింహ రావు, విజయుడు సంఘీభావం తెలిపారు.

మాట్లాడుతున్న సీనియర్ న్యాయవాది దేశాయ్

మంత్రాలయంలో మాట్లాడుతున్న నాయకులు

సర్పంచి ఎన్నికలకు రూ.కోట్లు..?

- ఖర్చుకు సిద్ధమంటున్న ఆశావహులు

ప్రజాశక్తి - మంత్రాలయం

మేనేజర్ పంచాయతీ ఎన్నికల్లో రూ.కోట్లు ఖర్చు పెట్టి నెగ్గాలని ఆశావహులు సిద్ధమవుతున్నారు. 2026 ఏప్రిల్, మే నెలలో జరగనున్న ఎన్నిలకు ప్రభుత్వం నుంచి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కానప్పటికీ మంత్రాలయం నుంచి ఓసీ జనరల్ వచ్చిందని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. టిడిపి ప్రముఖ జిల్లా నాయకులు కేవలం ఓసీకి రిజర్వేషన్ తెప్పించి పంచాయతీ సర్పంచిగా ఏకగ్రీవం చేయాలని చూస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరికొందరు బీసీలకు వస్తుందని భావించి టిడిపి మద్దతు కోరుతూ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డిని కలిసి స్థానికంగా ఉంటున్న వ్యక్తి రూ.2 కోట్లు ఖర్చు చేసేందుకు సమాయత్తమయినట్లు తెలిసింది. అందులో భాగంగానే మంత్రాలయంలో ఈ నెల 16, 17వ తేదీల్లో జరిగే గ్రామ దేవరకు ఆయన పేరుతో ఫ్లెక్సీలు కూడా వెలిశాయి. ఈ విషయం బయటకు పొక్కడంతో మరో వ్యక్తి ఎన్నికలకు రూ.3 కోట్లు ఖర్చు చేస్తానని ముందుకొచ్చినట్లు తెలిసింది. ఏళ్లుగా టిడిపిని నమ్ముకొని పార్టీకి సేవలు అందించిన వారు కొత్త వారు తెరపైకి రావడంతో అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. గ్రామ నాయకులకు సమాచారం ఇవ్వకుండా నేరుగా ఇన్‌ఛార్జిని కలిసి సర్పంచి ఎన్నికలకు పోటీ చేస్తానని చెప్పడంపై విమర్శలు చేస్తున్నారు. ఇక వైసిపి నుంచి కూడా ఆశావహులు పెరుగుతున్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యునిగా శ్రీనివాసులు

ప్రజాశక్తి - ఆదోని

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యవర్గంలో ఆదోనికి చెందిన శ్రీనివాసులుకు చోటు దక్కింది. తిరుపతి నగరంలో కచ్చాపి ఆడిటోరియంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు గత మూడు రోజులుగా జరిగాయి. అందులో భాగంగా ఆదోనికి చెందిన శ్రీనివాసులును రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. సోమవారం శ్రీనివాసులు మాట్లాడుతూ... విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిర్వహిస్తామన్నారు. ఆదోని మెడికల్ కళాశాల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసి కళాశాలను కాపాడుకుంటామని తెలిపారు. ఆదోని డిగ్రీ కళాశాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని పోరాటం నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన శ్రీనివాసులుకు ఎస్ఎఫ్ఐ ఆదోని పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శశిధర్, సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు.

CHANGE OF NAME

I SHALANGI MOHAMMED JAMEER S/O SHALANGI MAHABOOB BASHA H NO 21-52-2 SKD COLONY 3rd ROAD NEAR GST OFFICE ADONI KURNOOL DIST ANDHRA PRADESH-518301. I HAVE CHANGE MY NAME FROM SHALANGI MOHAMMED JAMEER (OLD NAME) TO ***SHALANGI MOHAMMED JAMEEL** (NEW NAME) HENCE FORTH. MY NAME BEING CALLED AS **SHALANGI MOHAMMED JAMEEL** FOR ALL MY FUTURE PURNOSES

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM PROHIBITION & EXCISE COURT KURNOOL
O.S.No.360/2024

S. Sugunamma & others. ...Plaintiffs
.Vs.
S.Nagaraju & others. ...Defendants

SUIT SUMMONS TO THE DEFENDANTS

To
D.2: S. Samuel S/o S. Gurrala Bajari,
D.3: S. Bujjanna alias Bujji S/o S. Gurrala Bajari,
Both are R/o Burramdoddi village C. Belagal Mandal, Kurnool Dist.

Whereas the above named plaintiffs have filed the above suit against you for partition and separate possession of the plaint schedule properties. Hence you are hereby required to appear before this court On 27.01.2026 at 10.30 AM in person or through an advocate and answer the said petition, otherwise the matter will be decided exparte.

(By court Order)
M.Rangappa,
Advocate,
Alur Town
Kurnool Dist.
Cell No.9160543201

మహారాజశ్రీ గౌరవనీయులైన నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : : కర్నూలు
O.S.No.1115 OF 2023
కోర్టు వారి ఉత్తర్వు/సూచనల మేరకు

కోపూరు చంద్రశేఖర్. ...వాది
Vs.
ఎ.సుబ్బయ్య బాబు. ...ప్రతివాది

Summons to the Defendant:

ఎ.సుబ్బయ్య బాబు, తండ్రి ఎ.వి.కృష్ణయ్య, ఇంటి నెం.45-202/1A, K.N.R. స్కూల్ ప్రక్కన, అశోక్ నగర్, కర్నూలు సిటీ.

పై వాది, పై కోర్టు నందు ప్రతివాది అయిన మీపై కేసు షెడ్యూలు దాఖలా అంగడిని ఖాళీచేసి తనకి స్వాధీన పరచమని, అలాగే కేసు షెడ్యూలు దాఖలా అంగడికి సంబంధించి లీజు బాకాయిలను తనకు చెల్లించమని పై వాది మీపై దావాను దాఖలు చేసియున్నాడు. పైన కనబరచిన కేసులో ప్రతివాది అయిన నీకు ఎన్నిసార్లు సమనులు పంపినను నీవు తీసుకోనందువలన కోర్టువారు పై కేసును 05/01/2026న నీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున నీవు తేదీ 05/01/2026 నాడు ఉదయం గం.10.30 ని.లకు గౌరవనీయులైన పై కోర్టు వారి ఎదుట హాజరై నీ అభ్యంతరములు స్వాయంగా కానీ లేదా నీ తరపు న్యాయవాదుల ద్వారా కాని తెలియజేసుకోనగలరు. లేనిచో నీ పరోక్షమున కేసును తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

కర్నూలు.
వాయిదా తేదీ : 05/01/2026

సి.సి.వి.రంగారెడ్డి,
న్యాయవాది, కర్నూలు.

కురువ వీధిలో సిసి రోడ్డు వేయాలి

- డివైఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని పి.కోటకొండ గ్రామంలోని కురువ వీధిలో సిసి రోడ్డు వేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, దేవనకొండ మండల ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ కోరారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కురువ వీధిలో మట్టి రోడ్డు అధ్వానంగా ఉందని, రహదారిపై మురుగునీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెంది అంటువ్యాధులు ప్రబలుతున్నాయని తెలిపారు. గతంలో కూడా పంచాయతీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమస్యను వివరించినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సిసి రోడ్డు వేయించాలని కోరారు.


కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

జిఒ ప్రకారమే చేయాలి

- పెద్దహరివాణం మండల సాధన కమిటీ

ప్రజాశక్తి - ఆదోని రూరల్

పెద్దహరివాణం మండలంలో ప్రభుత్వం ప్రకటించిన జిఒ ప్రకారం గ్రామాలను ఉంచాలని పెద్దహరివాణం మండల సాధన కమిటీ సభ్యులు కోరారు. సోమవారం కలెక్టర్ డాక్టర్ ఎ.సిరిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆమె సానుకూలంగా స్పందిస్తూ... 17 గ్రామాల్లో రెండు గ్రామాలు తొలగిస్తూ మండలం ఏర్పాటుకు ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామని తెలిపారు. సాధన కమిటీ సభ్యులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచి రాము, వార్డు మెంబర్లు మధు, మలిరెడ్డి, మీసేవ నాగరాజ్, బండి తిమ్మప్ప, సిఆర్‌పి హుసేనప్ప పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

- కమిషనర్‌కు జర్నలిస్టుల వినతి

ప్రజాశక్తి - ఆదోని

జర్నలిస్టుల కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని జర్నలిస్టులు కోరారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ కృష్ణకు కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ... జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం ఈఎస్ఐ ఆస్పత్రి రైల్వే గేట్ అవతల 2014లో స్థలం కేటాయించి పట్టాలు మంజూరు చేశారన్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో ముళ్ల కంపలు విస్తరించి ఉన్నాయని తెలిపారు. తాగునీటి పైపులైన్, రోడ్లు, డ్రెయినేజీ, విద్యుత్ సదుపాయం కల్పిస్తే నిర్మాణానికి పూనుకుంటామని చెప్పారు. త్వరలోనే సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని కమిషనర్ కృష్ణ హామీ ఇచ్చారు. జర్నలిస్టులు మునెప్ప, ఉరుకుందప్ప, రవి, ఆంజనేయులు, బాబా, యువరాజు ఉన్నారు.

30 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - కౌతాళం

కర్నూలులో ఎపి (బీసీ) గురుకుల పాఠశాల శ్రీశైలం 1994-1995 పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నారాయణ, లక్ష్మణాచారి, గాంధీ నాయుడు, రవి కిషోర్, డాక్టర్ శ్రీనివాసులు, పరశురాం, శ్రీనివాసులు తెలిపారు. సోమవారం కౌతాళంలో లక్ష్మణాచారి మాట్లాడుతూ... ఈనెల 21న ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నిర్వాహకులు ఆదివారం కర్నూలులో విరమణ చెందిన ప్రిన్సిపల్ అనసూయమ్మ, ఎస్ఎం.బాష, దామోదరం, రమణతో పాటు తమ గురువులను ఆహ్వానించినట్లు తెలిపారు. 30 ఏళ్ల తర్వాత కలుస్తున్న ఈ వేడుకలకు ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలకు చెందిన విద్యార్థులు హాజరవుతారని చెప్పారు. ఈ వేడుకలను నందికొట్కూరు రోడ్డులోని కెవిఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో చదివిన విద్యార్థులందరూ హాజరు కావాలని కోరారు.

ఆహ్వానం పలుకుతున్న నిర్వాహకులు

బాక్సింగ్‌లో విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - ఆదోని

తమ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపి ఉజ్వల భవితకు బాటలు వేసుకుంటున్నారని ఆదోని భాష్యం-1 స్కూల్ సురేంద్ర బాబు తెలిపారు. నాలుగో తరగతి చదువుతున్న గాయత్రి బాక్సింగ్‌లో ప్రతిభ చూపి మెడల్ సాధించారు. సోమవారం పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజంపేటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో అస్మిత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శిరీష, వైస్ ప్రిన్సిపల్ భార్గవ్, పిఇటిలు శంకర్, పవిత్ర ఉన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న సురేంద్ర బాబు

కబడ్డీ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

- రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు 3వ స్థానం

ప్రజాశక్తి - హోళగుంద

ఇటీవల గుంటూరులో జరిగిన 51వ రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీల్లో జిల్లా బాలికల జట్టు మూడో స్థానం సాధించింది. హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సి.భూమిక, సి.ఐశ్వర్య, పి.అనురాధ, కె.గాయత్రిలు జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం అభినందించారు. అలాగే ఆదోని రోటర్ క్లబ్ వారు ఆదివారం నిర్వహించిన కబడ్డీ పోటీల్లో హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలు విజయం సాధించారు. డివిజన్ స్థాయిలో ఉపాధ్యాయులకు త్రో బాల్ పోటీలు నిర్వహించగా హోళగుంద ఉపాధ్యాయులు రన్నర్‌గా నిలిచారు. ప్రధానోపాధ్యాయులు కబీర్ సాహెబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు షీల్డ్‌లు, సర్టిఫికెట్లు అందించి అభినందించారు. ప్రధానోపాధ్యాయులు కబీర్ సాహెబ్ మాట్లాడుతూ... భవిష్యత్తులో పాఠశాల ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

ప్రజాశక్తి - చిప్పగిరి

పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా చిప్పగిరి మండల కార్యాలయంలో సోమవారం ఎంపిడిఒ అల్లా బకాష్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సొసైటీ ఛైర్మన్ కొండ రామాంజనేయులు, పరిపాలనాధికారి శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపిడిఒ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలన్న పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర విభజన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన యువతకు మార్గదర్శకంగా నిలిచారని తెలిపారు. ఆయన ఆశయాలను ముందు తీసుకెళ్లాలని చెప్పారు.

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళు లర్పిస్తున్న అధికారులు

ఎమ్మెల్యే బీవీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జిల్లా కేంద్రంగా ఎమ్మిగనూరునే ప్రకటించాలి

- సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రంగయ్య

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

జిల్లా వెనుకబడిన పశ్చిమ ప్రాంత అభివృద్ధిని కాంక్షిస్తూ, నూతన జిల్లా కేంద్రంగా ఎమ్మిగనూరు పట్టణాన్నే ప్రకటించాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సి.రంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడారు. పశ్చిమ ప్రాంతాభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, ఆదోని జిల్లా ఏర్పాటు ఉద్యమానికి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఆదోని, మంత్రాలయం, పత్తికొండ నియోజకవర్గాలకు ఎమ్మిగనూరు మాత్రమే భౌగోళికంగా కేంద్ర బిందువుగా ఉందని గుర్తుచేశారు. ఎమ్మిగనూరులో వేల ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమై మాజీ మంత్రి బీవీ.మోహన్ రెడ్డి కృషితో ప్రజలకు పుష్కలంగా నీరు అందుతోందని చెప్పారు. విద్య, వైద్య, వాణిజ్య పరంగా పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఇన్ని అర్హతలున్న ఎమ్మిగనూరును కాదని, ఆదోనిని జిల్లా కేంద్రం చేసి, కార్యాలయాల కోసం మాత్రం ఎమ్మిగనూరు భూములను తీసుకుంటామంటే ప్రజలు సహించరని హెచ్చరించారు.

అన్నక్యాంటీన్‌లో వివక్షను నిర్మూలించండి

- కెవిపిఎస్ వినతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు పట్టణం సోమప్ప సర్కిల్‌లో అన్న క్యాంటీన్‌లో కొనసాగుతున్న వివక్షను నిర్మూలించాలని కెవిపిఎస్ నాయకులు కోరారు. దళితుడైన సుమాల బాలుపై కొనసాగుతున్న కుల వివక్షపై కర్నూలు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌లో వినతి పత్రం అందజేశారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎన్‌జి.కృష్ణ, రెడ్డిపోగు రమణ, భాస్కర్, ఆంథోని మాట్లాడుతూ... పట్టణానికి చెందిన సుమాల బాలు తండ్రి నిరుపేద చర్మకారుడని, ఫుట్ పాత్‌పై చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లో ఉన్న అన్న క్యాంటీన్‌లో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నారని చెప్పారు. ఆరోగ్యం తహశీల్దార్ కార్యాలయం ముందు ఉన్న టీ స్టాల్‌లో టీ తాగేందుకు కొంతమంది సిబ్బందితో కలిసి వెళ్లారని తెలిపారు. అన్న క్యాంటీన్‌కు భోజనం సరఫరా చేసే మనోజ్ అనే వ్యక్తి బాలుపై కక్ష సాధింపు చర్యగా ఆనంద రెడ్డి అనే కాంట్రాక్టర్‌కు తప్పుడు సమాచారం ఇచ్చాడని చెప్పారు. ఆనంద రెడ్డి బాలును డ్యూటీ నుంచి తొలగించారని, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తే.. విచారణ చేసి సూపర్‌వైజర్‌గా బాలును డ్యూటీలోకి తీసుకోవాలని ఆనంద రెడ్డికి చెప్పినా పట్టించుకోవడం లేదని విమర్శించారు.

వినతి పత్రం అంద జేస్తున్న కెవిపిఎస్ నాయకులు

చిన్న వయసులోనే కంటి సమస్యలను గుర్తించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల కర్నూలు జిల్లా సంఘం ,లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్, శాంతిరాం వైద్యశాలల సంయుక్త ఆధ్వర్యంలో బంగారుపేట ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు మురారి, శంకరప్ప, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాధర్ రెడ్డి , లయన్స్ జిల్లా గవర్నర్ అడ్వైజర్ లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ కుమార్‌లు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. పౌష్టికాహారం కంటి ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమన్నారు. తలనొప్పి, కంటి మంట, చూపు మందగించడం వంటి లక్షణాలు నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. వందమందికి ఉచిత పరీక్షలు చేయగా 20 మందికి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంఎల్ నరసయ్య, జి.సుదర్శన్ గౌడ్, అంగన్వాడీ

టీచర్లు ఆనందమ్మ, మమత, శాంతిరాం హాస్పిటల్ సునీల్, సోమశేఖర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు పాల్గొన్నారు.

రెఫరీ కోర్స్‌ను పూర్తి చేసుకున్న కర్నూలు తైక్వాండో కోచ్

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

ఇటీవల తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లాలో నేషనల్ తైక్వాండో పూమ్సే కోర్స్‌ను తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించారు. ఈ సెమినార్ కు కొరియా దేశం నుండి గ్రాండ్ మాస్టర్ వాన్ యాంగ్ లీ హాజరయ్యారు. ఈ కోర్స్ లో కర్నూలు జిల్లాకు చెందిన తైక్వాండో కోచ్ సతీష్ కుమార్, శివన్న పాల్గొని, శిక్షణలో ప్రావీణ్యం పొంది కోర్సు పూర్తి చేశారు. ఈ సందర్భంగా కోచ్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ సెమినార్ లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో ఎలాంటి ప్రదర్శన ఇవ్వాలి, ఎలా మార్కులు తెచ్చుకోవాలి అనే దానిమీద పూర్తిస్థాయి ట్రైనింగ్ తీసుకుని, పరీక్షలో సఫలమయ్యామన్నారు. రాబోయే రోజుల్లో కర్నూలు జిల్లాకు జాతీయస్థాయిలో పతకాలు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా టైక్వాండో పూంసే సెమినార్ ఇవ్వడానికి వచ్చిన కొరియన్ గ్రాండ్ మాస్టర్ వాన్ యాగ్‌లీ, న్యూ ఆంధ్ర ప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అచ్యుత్ రెడ్డి , జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ అభినందించారు.

డయల్ యువర్ సిఎండి కి 54 వినతులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎపిఎస్‌పిడిసిఎల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన 'డయల్ యువర్ ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి" కార్యక్రమం ద్వారా 54 వినతులు అందినట్లు ఎపిఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ పి. అయూబ్ ఖాన్ తెలిపారు. సంస్థ పరిధిలోని 9 జిల్లాల నుంచి వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను విన్నవించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో జాప్యం, విద్యుత్ లైన్ మార్పు, లో–ఓల్టేజ్ సమస్య, ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు వీటిలో వున్నాయి. వినియోగదారుల సమస్యలపై సంస్థ డైరెక్టర్ పి.అయూబ్ ఖాన్ మాట్లాడుతూ దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 9133331912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్(టెక్నికల్ అండ్ హెచ్‌ఆర్ డి) కె. గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు పి హెచ్‌కె.ఆదిశేషయ్య, జానకిరామ్, జె.రమణాదేవి, ఎన్. శోభావాలెంటీనా, ఎం. మురళీకుమార్, ఎం, ఉమాపతి, పి. సురేంద్ర నాయుడు, జనరల్ మేనేజర్లు కృష్ణారెడ్డి, రామచంద్ర రావు, చక్రపాణి, సురేంద్ర రావు, భాస్కర్ రెడ్డి. జగదీష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా సిఐటియు ఎర్ర జెండా

ప్రజాశక్తి- క్రిష్ణగిరి

క్రిష్ణగిరి మండలంఅమకతాడు టోల్ ప్లాజా పని గంటల పోరాటంలో ఆవిర్భవించిన శ్రమజీవుల స్వేచ్ఛా పతాక కార్మికులకు అండదండ సిఐటియు ఎర్రజెండా అని సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం, డోన్ పట్టణ అధ్యక్షులు బి.మాణిక్యం శెట్టి, మండల కో కన్వీనర్ బి.నాగమద్దయ్య సీనియర్ నాయకులు పి.రామాంజనేయులు, యుటిఎఫ్ నాయకులు రామమూర్తి టోల్ ప్లాజా యూనియన్ అధ్యక్షులు ఆర్కేవి.రాజు అన్నారు. సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా కేంద్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం అమకతాడు టోల్ ప్లాజా దగ్గర సీనియర్ నాయకులు పి.రామాంజనేయులు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు ఏర్పడిన తరువాత తొలిసారి మన రాష్ట్రంలో సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు విశాఖపట్నంలో నిర్వహించ తలపెట్టిందన్నారు. ఈ మహాసభలకు దేశంలోని 29 రాష్ట్రాల ప్రతినిధులు, కేంద్ర పాలిత ప్రాంతాల కార్మిక ప్రతినిధులు, పరిశీలకులతో పాటు పలు దేశాల నుండి సౌహార్ద ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. కనుక విశాఖలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలలో భాగంగా జనవరి 4న బహిరంగ సభకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో టోల్ ప్లాజా ఇంచార్జి ఎం.రాజు, ఎలక్ట్రిషన్ ఖాన్, జగదుర్తి సర్పంచి ఏకాంత రెడ్డి, సురేష్, మహేష్, కిట్టయ్య, ఫాతిమా బి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో ఫ్రెషర్స్ డే, వీడుకోలు పార్టీ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : కర్నూలు గవర్నమెంటు నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.పద్మావతి ఆధ్వర్యంలో కొత్తగా మొదటి సంవత్సరంలో బిఎస్‌సి నర్సింగ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రిన్సిపల్ ఎంఎస్‌సి నర్సింగ్ విద్యార్థినులకు విద్యార్థినులకు ఫ్రెషర్స్ డే పార్టీ జరపారు. రెండవ సంవత్సరం ముగించుకొని వెళుతున్న ఎంఎస్‌సి నర్సింగ్ విద్యార్థినులకు వీడుకోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేజీలో సత్ప్రవర్తన , రోగుల పట్ల సేవాబావం కలిగి ఉండాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించారు. కాలేజీ లెక్చరర్స్, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలను మరవకూడదు

-పొట్టిశ్రీరాములు ,వల్లబాయ్ పటేల్ కు ఘననివాళులు
-రాయలసీమ శకుంతల

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించి దేశ ప్రగతికి తనవంతు కృషి చేయాలని రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రాయలసీమ శకుంతల పిలుపునిచ్చారు. సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నగరంలోని అశోక్‌నగర్‌లోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి రాయలసీమ శకుంతల నివాళులు అర్పించారు. రాయలసీమ శకుంతల మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములును ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని రాయలసీమ శకుంతల మరొక్కసారి కోరారు. నేటి యువత పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడిచి రాష్ట్రానికి, దేశానికి తమ వంతు సేవ చేయాలన్నారు. ఆంధ్రుల కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం లోని వృద్ధులు, మహిళలు పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాములు, వల్లభాయ్ పటేల్ పటాలకు నివాళి అర్పిస్తున్న శకుంతల

మంత్రి నారాలోకేష్‌ను కలిసిన కర్నూలు క్రీడాకారినులు

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచించారు. సోమవారం న్యూ ఎంపి ఫ్లాట్స్‌లో కర్నూలుకు చెందిన క్రీడాకారులు పి. హేమలత, కె.శృతి, సిరి చేతనరాజ్, పి.లహరిలు కలిశారు. లోకేష్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఎంచుకున్న రంగంలో ప్రతిభచాటుతూ ఉన్నతంగా రాణించాలని సూచించారు.

శీతలీకరణ గిడ్డంగి నిర్మాణం పూర్తి చేయాలి

- ప్లీజ్ పద్ధతిలో నడుపుకొనుటకు ఆహ్వానం.

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

వ్యవసాయ మార్కెట్ కమిటీ కర్నూలు నందు మంజూరు చేయబడి 40 శాతం నిర్మాణం పని పూర్తి చేసు కొన్న శీతలీకరణ గిడ్డంగి ఓ బి టి బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్ఫర్ ప్రాతిపదికన ఆసక్తి కలిగిన శీతల గిడ్డంగి యజమానులు మరియు సంస్థలు లీజు పద్ధతిపై నిర్మాణం పూర్తిచేసుకుని నడుపుకొనుటకు గాను ఆసక్తి కలిగిన వ్యక్తులు లేదా సంస్థలు ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ కనపరిచిన వారికి కేటాయింపు కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు డిపిఆర్ పంపిదం అని మార్కెట్ యార్డ్ సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి ఆర్ జయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరముల కోసం అన్ని పని దినములలో మార్కెట్ కమిటీ కార్యాలయం నందు సంప్రదించ గలరున్నారు సంప్రదించవలసిన ఫోను నంబరు. ఎన్ కె కిషన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్. 9 7 0 1 4 88029, 08518 257536. అను నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

మదనంతపురంను పంచాయతీగా మార్చాలి

- మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవేంద్ర

ప్రజాశక్తి-మద్దికేర

మండలంలోని బస్నేపల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన మదనంతపురం గ్రామాన్ని నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని పత్తికొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవేంద్ర అన్నారు. మండల కేంద్రమైన మద్దికేరలో సోమవారం గ్రామస్తులతో కలిసి ఎంపిడిఒ కొండయ్యకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మా గ్రామస్తులకు ఏదైనా పని కావాలంటే ప్రతి విషయానికి రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న బస్నేపల్లి గ్రామపంచాయతీకి వెళ్లడానికి చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. మదనంతపురం గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. ప్రస్తుతం మా గ్రామంలో 2000 జనాభా 1050 ఓటర్లు ఉన్నారని, ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన పంచాయతీకి కావాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయని, అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాంజినేయలు, సంజప్ప, గోవిందరాజులు, హనుమప్ప, కోదండ రాముడు, లక్ష్మన్న, లింగమయ్య, మురళి, మాదన్న, నాగేంద్ర,కురువ లక్ష్మీ స్వామి పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మహనీయుల ఆశాలను కొనసాగించాలని మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు సిటి కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష వారి సేవలను కొనియాడారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 73 వ వర్ధంతి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 75 వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు కో ఆర్డినేటర్ అనంత రత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు యన్ సి బజారన్న, ఓబిసి జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు జి వెంకటస్వామి, రియాజుద్దీన్, డబ్ల్యు సత్య రాజు, షేక్ మాలిక్ భాష, కేశవ రెడ్డి, హుస్సేన్ బాషా, లోకరామయ్య, దస్తగిరి మొదలగువారు పాల్గొన్నారు.